27న జెడ్‌పి స్థాయీ సంఘ సమావేశాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాపరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఈనెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.వెంకట్రామన్ ఒక ప్రకటనలో తెలిపారు. 27న ఉదయం పది గంటలకు స్థాయీ సంఘాల సమావేశం ప్రారంభం కానుందని పేర్కొన్నారు. పది గంటలకు 6వ స్థాయి, 11 గంటలకు 3వ స్థాయి, మధ్యాహ్నం 12 గంటలకు 5వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు 2వ స్థాయి, మూడు గంటలకు 4వ స్థాయి, సాయంత్రం నాలుగు గంటలకు 7వ స్థాయి, ఐదు గంటలకు ఒకటో స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ధాన్యం సేకరణలో

జిల్లాకు ద్వితీయ స్థానం

- మూడు నెలల్లో రెండు కోట్ల మందికి 'ఉపాధి' లక్ష్యం
- రీ సర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రబీ ఈ-క్రాప్ బుకింగ్ వేగవంతం
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్
- ఎచ్చెర్ల ఎంపిడిఒకు షోకాజ్ నోటీసుకు ఆదేశాలు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఇప్పటివరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రాష్ట్రంలోనే జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. ఇందుకు కృషి చేసిన జాయింట్ కలెక్టర్, సంబంధిత అధికారులను అభినందించారు. ధాన్యం సేకరణ, రీ సర్వే, ఈ-క్రాప్, ఉపాధి హామీ, స్పందన తదితర అంశాలపై ఆర్‌డిఒలు, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోంపేట, పలాస, మందస, నందిగాం, హిరమండలం తదితర మండలాల్లో ట్రక్ షీట్ జనరేట్ కాకపోవడంతో రైతుల నుంచి ధాన్యం తీసుకోవడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటిపై రెండు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకు గ్యారంటీ లేని మిల్లులకు బదులుగా దగ్గరలోని బి.జి ఉన్న మిల్లులకు ధాన్యం పంపవచ్చనే స్పష్టత అధికారులకు ఉండాలన్నారు. రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

జిల్లాలో రీ సర్వే మరింత వేగవంతం కావాల్సి ఉందని, దీనిపై తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిసారించాలని మండల అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి నెలాఖరుకు 221 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 80 గ్రామాల్లో మాత్రమే రీ సర్వే పూర్తయిందన్నారు. వచ్చే నెలకు ఆర్‌ఒఆర్ పూర్తి కావాలంటే ఈ నెలాఖరుకు డిఎల్‌ఆర్ పూర్తి కావాల్సి ఉందన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టిసారించి లక్ష్యాలను అధిగమించాలని కోరారు. రబీ ఈ-క్రాప్ బుకింగ్‌లో జిల్లా వెనుకంజలో ఉందని, దాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. 25 శాతం వరకు ఇకెవైసి కాలేదని, ఇకెవైసి కానిదే పిఎం కిసాన్ వర్తించబోదన్నారు.

జిల్లాలో స్టోన్ ప్లాంటేషన్ మరింత వేగవంతం కావాలన్నారు. మిగిలిన ప్రాంతాల్లోనూ స్టోన్ ప్లాంటేషన్ చేపట్టి పూర్తి చేస్తే వాటికీ చెల్లింపులు చేస్తామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం పనుల్లో సరైన అవగాహన లేకపోవడంపై ఎచ్చెర్ల ఎంపిడిఒకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లాపరిషత్ సిఇఒ ఆర్.వెంకట్రామన్‌ను ఆదేశించారు. మంజూరు చేసిన పనులపై ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టిసారించి, వారికి అప్పగించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ కింద రోజుకు రూ.250 కూలి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే వారానికి జిల్లావ్యాప్తంగా గరిష్ట కూలి అందరికీ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో రోజుకు 75 వేల మందితో పనిచేయించాల్సి ఉండగా, 57వేల మంది మాత్రమే హాజరవుతున్నారని చెప్పారు. ఇకపై రోజుకు లక్ష మందికి పనులు కల్పించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ మూడు నెలల్లో రెండు కోట్ల మందికి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందనలో వచ్చే ఫిర్యాదులపై లబ్ధిదారుల ఫొటోలను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కచ్చితమైన గడువుతో సమాచారాన్ని అందజేయాలన్నారు. స్వచ్ఛ సంకల్పం కింద జిల్లాలో 628 షెడ్లు పూర్తయ్యాయని, వాటిలో 518 షెడ్లు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. మిగిలిన 110 షెడ్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం జరుగుతున్న ప్రాంతాల్లో అపారిశుధ్యం నెలకొంటే ఇఒపిఆర్‌డిలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, వ్యవసాయశాఖ జెడి కె.శ్రీధర్, డిఆర్‌డిఎ, డ్వామా పీడీ డి.వి విద్యాసాగర్, జి.వి చిట్టిరాజు, ఇతర జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, మండల వ్యవసాయ అధికారులు, ఎపిఒలు, ఇతర మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒను నిలదీస్తున్న రవికుమార్

రెండు వేల మంది అనర్హులకు పింఛన్లు

- ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- అధికారులను నిలదీసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు రవికుమార్
- బాధ్యులైన అధికారులపై లోకాయుక్తను ఆశ్రయిస్తా

ప్రజాశక్తి - పొందూరు

ఆమదాలవలస నియోజకవర్గంలో సుమారు రెండు వేల మందికి తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు మంజూరు చేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ఆరోపించారు. వీటిపై అధికారులకు పూర్తిస్థాయిలో సమాచారంతో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదన్నారు. దీనిపై లోకాయుక్తను ఆశ్రయిస్తానని తెలిపారు. మండలంలో అనర్హులకు పింఛన్లు అందజేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలపై ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ హరిహరరావు సోమవారం ప్రశ్నించారు. ఆధారాలు అందజేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పింఛన్ల మంజూరులో జిల్లాలో భారీస్థాయిలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో వైసిపి నాయకులు ఒక్కొక్కరి వద్ద సుమారు రూ.50 వేలు తీసుకుని తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు మంజూరు చేయించారని తెలిపారు. పింఛన్ల స్కామ్‌లో సుమారు రూ.10 కోట్లు చేతులు మారాయన్నారు. నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ కీలక నేత, ఆయన తనయుని కనుసన్నల్లోనే జరిగాయని ఆరోపించారు. మండలంలోని పెనుబర్తిలో రైల్వే పింఛను పొందుతున్న విశ్రాంతి ఉద్యోగి భార్యకు, 60 ఏళ్లు కన్నా తక్కువ వయసున్న వారికి ఆధార్ కార్డులో మార్పులు చేసి పింఛన్లు అందజేస్తున్నారని ఆరోపించారు. ఒక వాలంటీరు తల్లికి ఒంటరి భార్య పింఛన్, తండ్రికి వృద్ధాప్య పింఛను ఇస్తున్నారని తెలిపారు. రికార్డులను ట్యాంపరింగ్ చేసి అందజేస్తున్న పింఛన్లపై 2020లో అప్పటి ఎంపిడిఒ, డిఆర్‌డిఎ పీడీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వీరందరిపై లోకాయుక్తకు వెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రామ్మోహన్, నాయకులు బలగ శంకరభాస్కరరావు, బాడాన శేషగిరినాయుడు, కె.శ్రీనివాసరావు, ఎస్.రమణ పాల్గొన్నారు.

యువగళం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు

ఏదైనా 'యువగళం' ఆగదు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చినా, ఇవ్వకపోయినా నారా లోకేష్ చేపట్టే యువగళం పాదయాత్ర ఆగే ప్రసక్తే లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడలో గల క్యాంపు కార్యాలయంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి యువగళం పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు అండగా నిలిచేందుకు లోకేష్ చేపడుతున్న పాదయాత్రను పార్టీ శ్రేణులు, ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు మూడున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని యువతకు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, ఉత్తుత్తి జాబ్ క్యాలెండరుతో యువత గొంతు కోశారని దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వ విధానాలతో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో చాలామంది ముఖ్యమంత్రులు పనిచేశారని, జగన్ వంటి సైకో ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. యువత భవిష్యత్‌కు భరోసా ఇచ్చేందుకు లోకేష్ పాదయాత్రకు ఉపక్రమించారని చెప్పారు. లోకేష్ పాదయాత్ర ప్రకటించినప్పట్నుంచీ వైసిపి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషు, నాయకులు మెండ దాసునాయుడు, టి.రామకృష్ణ, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 108 ఉద్యోగుల దీక్షలు

దీక్ష చేస్తున్న 108 ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: పలు సమస్యల పరిష్కారం కోరుతూ 108 ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన 108 ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. జెడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు విజయ మోహన్ మాట్లాడుతూ 108 ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నియామకాల్లో అర్హత కలిగిన 108 ఉద్యోగులకు వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని కోరారు. తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించేందుకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ఇఎంటిలకు రూ.30 వేలు, పైలట్‌కు రూ.28 వేలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

టోల్‌ప్లాజా కార్మికులకు న్యాయం చేయాలి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్
- జెడ్‌పి కార్యాలయం ఎదుట నిరసన

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని చిలకపాలెం టోల్‌ప్లాజా కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై నగరంలోని జిల్లాపరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపిన అనంతరం స్పందనలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, జనసేన పార్టీ నాయకులు పేడాడ రామ్మోహనరావు, బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు జి.రామప్పడు మాట్లాడుతూ చిలకపాలెం టోల్‌ప్లాజాలో వస్తున్న ఆదాయాన్ని తగ్గకుండా మడపాం, నాతవలస టోల్‌ప్లాజాల్లో టోల్ రుసుమును పెంచి సర్దుబాటు చేసినట్లుగానే కార్మికులనూ సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. చిలకపాలెం టోల్‌ప్లాజాలో 15 ఏళ్లుగా పనిచేస్తున్న 106 మంది కార్మికులను రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. కార్మికులు పలుమార్లు నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్‌ను కలిసి విన్నవించినా, పలురూపాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని చెప్పారు. నేషనల్ హైవే అధికారులు కార్మికులను రోడ్డున పడేసి గ్రాట్యూటీ, పరిహారం చెల్లించకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. రూ.వేల కోట్ల టోల్ రుసుములు వసూలు చేస్తున్న హైవే అధికారులు మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. దేశం కోసం సరిహద్దుల్లో కాపలా కాసిన మాజీ సైనికులపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నేషనల్ హైవే అధికారులు, యూనియన్ సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి 106 మంది చిలకపాలెం టోల్‌ప్లాజా కార్మికులను రెండు టోల్‌ప్లాజాల్లో సర్దుబాటు చేసి విధుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ నష్టపరిహారం చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సైనికుల అసోషియేషన్ సనపల రామారావు, చిలకపాలెం టోల్‌ప్లాజా ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.వి నర్సింహులు, నాయకులు ఎం.శంకరనారాయణ, ఎ.వి.ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ చిట్టిరాజు

'ఉపాధి'తో సుస్థిర వనరులు

ఎచ్చెర్ల: ఉపాధి హామీలో కూలీలు బాగా పనిచేస్తే గరిష్ట కూలి పొందవచ్చని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి చిట్టిరాజు అన్నారు. మండలంలోని పొన్నాడ పంచాయతీ పరిధిలోని కమ్మపేటలో ఉపాధి హామీ పనులను సోమవారం పరిశీలించారు. కూలీలు రెండు పూటలా ఎనిమిది గంటలు పనిచేయాలని చెప్పారు. సమయపాలనతో కనీసం ఆరు గంటలు పనిచేసినా రూ.257 కూలిని పొందవచ్చని తెలిపారు. చేసిన పనికి కొలతల ప్రకారం చెల్లింపులు జరుగుతాయన్నారు. ఉపాధి పనుల్లో మీరే యజమానులని, ఉద్యోగులు సహాయకులుగానే ఉంటారని చెప్పారు. గ్రామాల్లో సుస్థిర వనరులు సృష్టించుకోవాల్సిన బాధ్యత కూలీలపైనే ఉందన్నారు. చెరువులు, పంట కాలువల పనులు బాగా చేస్తే నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. తద్వారా పంటలకు అవసరమైన నీరు సమృద్ధిగా లభించడంతో పాటు భూగర్భ జలాలూ పెరిగి తాగునీటి ఇబ్బందులు తీరుతాయని తెలిపారు. జాబుకార్డు ఉన్న ప్రతి కూలీ వంద రోజుల పాటు పనులకు రావాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ శోభారాణి, ఇసి నారాయణమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు నాయుడు, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంలో అలక్ష్యం వద్దు

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వినతుల పరిష్కారంలో అలక్ష్యం వద్దని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు జవాబుదారులుగా ఉండాలని, అప్పుడే ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందన్నారు. నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా 259 మంది వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతులు అందజేశారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్‌తో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ఏ ఒక్క వినతి పరిష్కారం కాలేదని తిరిగి రాకూడదన్నారు. శాశ్వత పరిష్కారాన్ని నిర్ణీత కాలవ్యవధిలో చూపించి పరిష్కార పత్రాలను అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు స్పందనలో ఎటువంటి వినతులు తీసుకుని రావద్దని, అలా వస్తే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయి పోర్టల్‌లో జిల్లాకు సంబంధించి 26 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి సత్వరం పరిష్కారం చూపాలన్నారు.

రబీ సాగుకు నారాయణపురం ఆనకట్ట నుంచి కుడి కాలువ ద్వారా నీటిని అందించాలని ఎచ్చెర్ల మండలానికి చెందిన పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. నగరంలోని నివాసముంటున్న పేద కుటుంబాలు అప్పులు చేసి మరీ డిడిలు కట్టి ఏళ్లు గడుస్తున్నా, టిడ్కో ఇళ్లను పంపిణీ చేయడం లేదని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు ఫిర్యాదు చేశారు. ధాన్యం విక్రయించి నెలరోజులు గడుస్తున్నా డబ్బులు ఖాతాలకు జమ కావడం లేదని, తక్షణమే చెల్లింపులు చేయాలని పలాస మండలం జె.శాసనాంకు చెందిన పలువురు రైతులు వినతిపత్రాలు అందజేశారు. రీ సర్వే పూర్తయిన తర్వాత వచ్చిన పాసు పుస్తకాల్లో తప్పులు ఉన్నాయని, వాటిని సరిదిద్ది న్యాయం చేయాలంటూ శ్రీకాకుళం మండలానికి చెందిన పలువురు రైతులు ఫిర్యాదులు అందజేశారు.

ఆధార్ అప్‌డేషన్ కేంద్రం ఏర్పాటు

స్పందన వద్ద ప్రతి సోమవారం ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని నిర్వహించేందుకు కౌంటరును జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016కు ముందు ఆధార్ కార్డు చేయించుకున్న వారు కార్డులో చిరునామా, ఫొటో, సెల్ నంబరు ఇతర మార్పులను సంబంధిత ధ్రువపత్రాలు అందించి అప్‌డేట్ చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్, జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతుల ఇబ్బందులు పట్టడం లేదు

ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి - కంచిలి

పంట పొలాల్లోని ధాన్యం నేరుగా కొనుగోలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వాస్తవంలో రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. మండలంలోని పెద్ద శ్రీరాంపురం గ్రామంలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి మూడేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎంపీ తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలు ఒక్క ఛాన్స్ అంటూ జగన్‌కు అవకాశం ఇచ్చి ఇదేం ఖర్మరా బాబు అన్న దుస్థితిలోకి వచ్చారన్నారు. జగన్‌ను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు రోజుకు ఒక నిబంధనలు పెడుతూ రైతులకు ఇబ్బందులు కలిగించడమే తప్ప పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు జరపడం లేదన్నారు. మిల్లులో ధాన్యం అన్‌లోడింగ్ తీసుకోక, రోడ్లపైనే రైతులు కాపలా కాయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులు ఇబ్బంది పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా, ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీకి నిజమైన అండ, దండ కార్యకర్తలే అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాదిన విమల, మాజీ సర్పంచ్ మాదిన రామారావు, నాయకులు కామేష్ రెడ్డి, మద్రిపాటి పూర్ణచంద్ర, బొడ్డ రామ్ కుమార్, టీవీ రమణ, వూనా ర వికుమార్, పిలక చినబాబు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారమే ధ్యేయం

మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

ఉద్దానంలో మరణ మృదంగం మోగిస్తున్న కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి పలాసలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్ నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. అమలపాడులో సోమవారం సర్పంచ్ దున్న రత్నం బాలరాజు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ కిడ్నీ రోగులను టిడిపి ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని అన్నారు. వంశధార నుండి రూ.700 కోట్ల వ్యయంతో ఇంటింటికీ తాగునీరు అందించే పథకం పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. రూ.కోటితో అమలపాడు గ్రామంలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామని అన్నారు. ఈ రెండు ప్రాజెక్టులకు మార్చి, ఏప్రిల్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. కొత్తగా కిడ్నీ బాధితులు నమోదు కాకూడదనేది సిఎం జగన్ లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. చంద్రబాబుకి మళ్లీ అధికారం అప్పగిస్తే సంక్షేమానికి మంగళం పాడేస్తారని అన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్‌తో ముడిపడి ఉన్నాయని, ప్రజలు తెలివిగా ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ ప్రతినిధి పాలిన శ్రీనివాస్, వైసిపి నాయకులు పి.గురయ్యానాయుడు, పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు,మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, ఎం.హరినారాయణ, ఎన్.ప్రేమ్‌కుమార్, సర్పంచ్‌లు చింత హేమారావు, అట్టాడ గోపి, నర్తు లక్ష్మీనారాయణ, చిరంజీవి, కె.శ్రీను, వి.కరుణాకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

రెండు రోజులైంది.. ట్రక్ షీట్ ఎప్పుడిస్తారు?

ట్రాక్టర్లతో తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతుల నిరసన

నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి - నందిగాం

రోజులుగా ట్రక్కు సీట్లు కోసం నిరీక్షిస్తున్నామని, ఇంకెప్పుడు ఇస్తారంటూ రైతులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ట్రాక్టర్లతో నిరసన తెలిపారు. తహశీల్దార్ ఎం.సుధారాణి, ఎఒ శ్రీకాంత్ వర్మకు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం విక్రయించేందుకు ట్రాక్టర్లతో ధాన్యం తీసుకొచ్చామని, రోజుల తరబడి నిరీక్షిస్తున్నా ట్రక్కు సీట్లు రాక ట్రాక్టర్లతో నిరీక్షిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ అద్దెలు ఎలా కట్టాలని ప్రశ్నించారు. మంచులోనే వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుధారాణి మాట్లాడుతూ రైతులు సంయమనం పాటించాలని కోరారు. మండలంలో 14 రైస్ మిల్లులు ఉన్నాయని, వాటిలో మండలంలోని ధాన్యం కొనుగోలు చేసే వీలుందని చెప్పారు. బీజింగ్ అయిపోవడం వల్ల కొనుగోలులో ఆలస్యం జరిగిందని, తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నారు. సాయంత్రం 4గంటల నుంచి నందిగాం మండలంలో రెండు మిల్లులకు బీజింగ్ వస్తుందని ఉన్నతాధికారులు చెప్పారని ఆమె తెలిపారు. తక్షణమే ట్రక్కు సీట్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన రైతులు వెనుతిరిగారు. కార్యక్రమంలో రైతులు ఎన్.సవరయ్య, ఎం.వాసు, ఆర్.ధర్మారావు, కె.మోహనరావు, పి.వెంకటరావు, ఎం.చిన్నారావు, కాపు తెంబూరు, సుభద్రాపురం, దేవీపురం, నందిగాం, తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నమూనా చెక్కును స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

'రెడ్డీస్' రూ.25 లక్షల ఆర్థికసాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రధానమంత్రి టి.బి ముక్త భారత్ అభియాన్ కింద డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఆర్థికసాయం అందజేసింది. జిల్లాలో 595 మంది టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం ఆరు నెలల పాటు అందించేందుకు సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా రూ.25 లక్షల చెక్కును అందించింది. క్షయ నియంత్రణాధికారి డాక్టర్ అనురాధ సమక్షంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ బి.సురేష్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్, జిల్లా పరిషత్ సిఇఒ వెంకట్‌రామన్, నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

వినతులను స్వీకరిస్తున్న రాహుల్‌కుమార్ రెడ్డి

ప్రతి ఫిర్యాదుకూ పరిష్కారం చూపాలి

సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకూ పరిష్కార మార్గం చూపాలని సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని నేలబొంతులో డివిజనల్ స్థాయి స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో స్పందన కార్యక్రమం నిర్వహించడంతో ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులకు అశ్రద్ధ వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో పాఠశాల, రహదారి, తాగునీటి వంటి సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ఫిర్యాదు చేశారు. కొత్తూరు మండలం దిమిలికి చెందిన గిరిజనులు తమకు అటవీ పట్టాలు ఇచ్చినప్పటికీ రైతు భరోసా పడడం లేదని విన్నవించారు. ధాన్యం షెడ్యూల్ పేరుతో రైతులకు ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సరోజని, ఎంపిడిఒ పి.చంద్రకుమారి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఆహ్వానం

వజ్రపుకొత్తూరు: ఈ నెల 28, 29, 30వ తేదీ వరకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ ఊరమ్మ తల్లి కబడ్డీ టోర్నీ నిర్వాహకులు తెలిపారు. సోమవారం కొండవురులో సర్పంచ్ కొల్లి భాస్కరరావు, మాజీ ఎంపిటిసి ఇప్పిలి అప్పన్న మాట్లాడుతూ ఆసక్తిగల జట్లు 9542887464 ,7036163416 నెంబరును సంప్రదించాలని కోరారు. ప్రతి జట్టు ప్రవేశ రుసుం రూ.500లు చెల్లించాలని, భోజనం, వసతి కల్పిస్తామని తెలిపారు. ఈ నెల 26 లోపు ఆసక్తిగల జట్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మొదటి బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.15000, తృతీయ బహుమతి రూ.పది వేలతో పాటు షీల్డ్‌లు అందజేస్తామని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజల ముంగిటకు పంపే ప్రక్రియే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని చీమలవలస లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జన సంక్షేమమే లక్ష్యంగా జనం

మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

మెచ్చిన పాలనను అందిస్తున్నారని కొనియాడారు. మూడున్నరేళ్ల జగన్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎంపిటిసి ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, వైస్ ఎంపిపి సోమరాజు జగన్నాథం, సర్పంచ్‌లు ఎన్ని రామచంద్రరావు, చిలకలపల్లి సురేష్, సైలాడ దాసునాయుడు, తహశీల్దార్ ఎస్.గణపతి, ఎఒ మెట్ట మోహనరావు పాల్గొన్నారు.

లఖిందిద్దిలో గడప గడపకు..

కోటబొమ్మాళి: మండలంలోని లఖిందిద్దిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. దువ్వాడ గడప గడపను సందర్శించి, ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని ఆరా

ఆమదాలవలస : వృద్ధురాలితో మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

తీశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందిస్తున్నట్లు చెప్పారు. అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకున్న వంటే పథకాన్ని అందిస్తామని అన్నారు. అనంతరం కోటబొమ్మాళి పశువైద్యశాలలో పశువైద్యాధికారులు ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టికాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల సచివాలయ కన్వీనర్లు జి.నాగభూషణరావు, సర్పంచ్ బమ్మిడి గణపతిస్వామి, నూక సత్యరాజు, డి.రోజా రామకృష్ణ, కె.సంజీవరావు, బి.సూర్యారావు, రామరాజు, తహశీల్దార్ ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

జెఎన్‌టియు కాకినాడ వర్సిటీలో పలు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన 'ఐతమ్' క్రీడాకారులను ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం అభినందించారు. వెయిట్ లిఫ్టింగ్ 102 కేజీల విభాగంలో 180 కేజీల బరువు ఎత్తి బంగారు పతకంతోపాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఐటి ఫైనల్ ఇయర్ విద్యార్థి కర్రి వినోద్ కుమార్, ఎంటెక్ చదువుతున్న బిర్లంగి రాజశేఖర్ 55 కేజీల విభాగంలో 125 కేజీల బరువు ఎత్తి బంగారు పతకాన్ని గెలుపొందాడు. సివిల్ ఫైనల్ ఇయర్‌కు చెందిన భవిరి తేజేశ్వరరావు 61 కేజీల విభాగంలో 100 కేజీల బరువు ఎత్తి వెండి పతకం సాధించారు. దేహ దారుఢ్య పోటీల్లో తృతీయ ఏడాది సివిల్ విద్యార్థి వి.తేజేశ్వరరావు 55 కేజీల విభాగంలో రజితం, ఇదే బ్రాంచి ఫైనల్ ఇయర్‌కు చెందిన మరో విద్యార్థి ఎ.సాయి కృష్ణ 60 కేజీల విభాగంలో రజిత పతకాలను గెలుపొందారు. వీరితో పాటు మార్చిలో చండీఘర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి బాలా బ్యాంట్మింటన్ పోటీకి మెకానికల్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఎ.లోకేష్ ఎంపికకావడంపై ఆయన ఆనందించారు. అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ మురళీధర్, పీడీలు ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజేశ్వరి, వెంకటి ఉన్నారు.

క్రీడాకారులతో అధ్యాపకులు

సోంపేట : బాలిక ఆకృతిలో విద్యార్థులు

బాలికలను కాపాడుకుందాం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

బాలికల రక్షణ కోసం అనేక చట్టాల ఉన్నాయని, ప్రతి ఒక్కరూ వాటిని పాటించి బాలికలను కాపాడుకుందామని ఎంపిపి బోర పుష్ప అన్నారు. సోమవారం బాలికల దినోత్సవం సందర్భంగా కె.శాసనం జెడ్‌పిఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కారింగ త్రినాథ్, అధ్యాపక బృందం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సోంపేట: స్థానిక సంస్కార భారతి విద్యాసంస్థల్లో సోమవారం బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.దాసు మాట్లాడారు. ప్రస్తుతం బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని ఎదుర్కొనే పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం బాలికల అభివృద్ధికి, రక్షణకు తీసుకుంటున్న చర్యలు, చట్టాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు బాలిక ఆకృతిలో కూర్చొని, ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం దేవరాజు, శ్రీనివాసరావు, శ్రీరామ్మూర్తి, కవి బాబు, ఎఒ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి స్పందనకు 31 అర్జీలు

శ్రీకాకుళం: స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్‌పి జి.ఆర్.రాధిక పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 31 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ మేరకు ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలపై సానుకలంగా స్పందించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు చేశారు. కుటుంబ కలహాలు ఏడు, సైబర్ మోసాలు రెండు, భూవివాదాలు ఆరు, పాత ఫిర్యాదులు ఏడు, ఇతరులు తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయి. పోలీసు పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కరించాలని పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి టి.పి.విఠలేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు అండ

పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటూ వారి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్‌పి రాధిక

సమస్యల పరిష్కరానికి ఎల్లవేళల సిద్ధంగా ఉంటామని ఎస్‌పి స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ... మృతి చెందిన కానిస్టేబుల్ జి.చుక్కారావు, క్రైమ్ పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కానిస్టేబుల్ బి.అప్పలనాయుడు కుటుంబాలకు ఫ్లాగ్ ఫండ్ కింద ఒక్కొక్కరికీ రూ.75 వేలు చొప్పున చెక్కును అందజేశారు. ఏ సమస్య వచ్చినా, ఏ సహాయం కావాలన్నా తక్షణం స్పందించి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

క్రైమ్ కార్నర్

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని బాణాంలో ఈ నెల 17న జరిగిన కొట్లాటలో గాయపడిన కొన్న తవుడు (50) విశాఖపట్నంలో కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. పోలీసుల కథనం మేరకు... 17న గ్రామంలో మృతుడు మద్యం మత్తులో సమీప బంధువైన మహిళతో హేళనగా మాట్లాడాడు. ఆ మహిళ మేనల్లుడు సురేష్ మందలించి కర్రతో కొట్టడంతో కింద పడిపోయాడు. కిందన ఉన్న రాయి తలకు తగలడంతో తీవ్రంగా తవుడు గాయపడ్డాడు. వెంటనే జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి విశాఖపట్నం కెజిహెచ్‌కు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య అప్పలనర్సమ్మ ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

11 మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలంలోని రామతీర్థం రోడ్డులో ఆటో అదుపు తప్పి సోమవారం బోల్తా పడడంతో 11 మంది విద్యార్థులు గాయపడ్డారు. మండలంలోని కొండములగాం వద్ద వేల్పూరాయి, నడుకుదిటిపాలెం తదితర గ్రామాల నుంచి రణస్థలానికి విద్యార్థులతో వస్తున్న ఆటో ఈ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో సూర్య, మోడల్ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థులు గాయపడ్డాడు. వెంటనే స్థానికులు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, టిడిపి నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు వేర్వేరుగా ఆస్పత్రికి వద్దకు చేరుకుని పరామర్శించి వైద్యులతో మాట్లాడి చిన్నారుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

వివాహిత అదృశ్యం

లావేరు : మండలంలోని గుంటుకుపేటకు చెందిన అమంగి భవాని ఈ నెల 20న అదృశ్యమైందని హెచ్‌సి జి.రామారావు తెలిపారు. ఉదయం ఆలయానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదని వెళ్లిందన్నారు. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో పరిసరాలు, బంధువుల ఇళ్ల వద్ద వాకబు చేశారని తెలిపారు. అయినా ఫలితం లేకపోవడంతో భవాని తన తండ్రి సన్యాసిరావు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారని అన్నారు. గతేడాది మే నెలలో నరసన్నపేట మండలం చెన్నపురానికి చెందిన కరజాడ రమణతో వివాహమైందని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. భార్యాభర్తలు ఇద్దరు ఉపాధి నిమిత్తం చెన్నైలో వెళ్లారని, తన భర్త ఇష్టం లేదని గతేడాది ఆగస్టులో కన్నవారి ఇంటికి వచ్చేసిందని అన్నారు. అప్పటి నుంచి తల్లిదండ్రుల వద్దే ఉంటుందని, 20 నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి మృతి

నందిగాం: ఆనందపురం మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు కణితి కృష్ణమూర్తి సోమవారం ఉదయం మృతిచెందారు. కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపిపి శ్రీరామ్మూర్తి ఆనందపురం వెళ్లి ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణమూర్తి 40 ఏళ్లుగా ఆనందపురం పంచాయతీ సర్పంచ్‌గా పని చేశారు. వైసిపి అభివృద్ధికి కృషి చేశారు. ఆయన సేవలు మరువలేనివని తిలక్ అన్నారు. సర్పంచ్‌లు బొమ్మాళి గున్నయ్య, ఎర్రన్న రామచంద్రుడు, ఆర్.ధర్మారావు, తదితరులు కృష్ణమూర్తి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

పళ్లను పరిశీలిస్తున్న వెంకటరావు

జ్యూస్ షాపు తనిఖీ

ఆమదాలవలస : పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న తిరుమల ఫ్రూట్ జ్యూస్ అండ్ మిల్క్ సెంటర్‌పై అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటరావు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాపు నిర్వాహకుడు ఎ.మహేష్ ఫుడ్ లైసెన్స్ లేకుండా అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా షాపును నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని, అందుకే తనిఖీలు నిర్వహించి శాంపిల్స్ సేకరించామని పేర్కొన్నారు. బొప్పాయి, అరటి వంటి పళ్లు కుళ్లిన దశలో ఉన్నాయని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం సరికాదని నిర్వాహకుడిని హెచ్చరించారు. లేబర్ అనుమతులు లేకుండా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈగలు, దోమలు మూగుతూ జ్యూసులు విక్రయిస్తున్న ప్రదేశం పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేస్తూ... కేసు నమోదు చేశామని తెలిపారు. తనిఖీల్లో ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మి పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో రాణించిన విద్యార్థులు

టెక్కలి: మండలంలోని పెద్దశాన ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న డి.రోషిత్, ఆర్.ఢిల్లేశ్వరి స్వర్ణం, సబ్ జూనియర్ విభాగంలో బి.మాధురి, ఎన్.జోషిత వెండి పతకాలు సాధించారు. తైక్వాండో పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులను హెచ్‌ఎం టి.అప్పలస్వామి అభినందించారు. కోచ్ పాండవుల జగదీష్‌ను, విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

రెడ్‌క్రాస్ విభాగం ఏర్పాటు

పోలాకి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎపి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ఈదులవలసలో జూనియర్ రెడ్‌క్రాస్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. సోమవారం విద్యార్థులను భాగస్వామ్యం చేసి, నేత్రదానం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపాల్ ప్రవీణ

జగన్ పాలనలో ప్రజలకు కష్టాలు

ఎంపీ రామ్మోహన్‌నాయుడు

మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక రకాలుగా కష్టాలు పడుతున్నారని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మండలంలోని కొఠారిలో ప్రవాసాంధ్రుడు నిర్మించిన నూతన విశ్రాంతి భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఆరు నెలల పాటు అనేక విపత్తులు ఎదుర్కొని కష్టపడి పండించిన వరిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం తాత్సారం చేస్తోందని అన్నారు. పండిన ధాన్యం కొనుగోలు చేయక, కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించక ముప్పుతిప్పలు పెడుతోందని విమర్శించారు. టిడిపి హయాంలో సంక్రాంతికి ముందే ధాన్యం కొనుగోలు చేసి, డబ్బులు రైతులకు ఇచ్చేవారిమని అన్నారు. జిల్లాలో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే కేవలం 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, చేతులు దులుపుకుంటున్నారని చెప్పారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుంటే రైతుల తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బి.అశోక్, టిడిపి నాయకులు సాడి సహదేవ్‌రెడ్డి, దక్కత ఢిల్లీరావు, సీపాన వెంకటరమణ, రమేష్, కె.శంకరరావు, కామేశ్వరరావు, లోహిదాస్, సూర్యనారాయణ, నరేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

పలాస: మున్సిపాలి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పార్టీలకు అతీతంగా వార్డుల్లో రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి నీలాపురం గ్రామంలో 14వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు రూ.25 లక్షలతో 400 మీటర్ల పొడవున నూతన రహదారి నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా, ప్రాంతం ప్రాతిపదికన

శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ గిరిబాబు

పనులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కర్రి మాధవరావు, మున్సిపాలిటీ డిఇ బల్ల హరి, వైసిపి నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త రకం చెరుకుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

కొత్త రకాల చెరుకుపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రాంతీయ పరిశోధనా స్థానం అనకాపల్లి ఎడిఆర్ డాక్టర్ పి.వి.కె.జగన్నాథం అన్నారు. పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో 41వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్లం నాణ్యత కలిగిన కొత్త రకాల చెరుకు రకాలపై రైతులలో ప్రాచుర్యం తీసుకురావాలన్నారు. రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం పెంచుకోవాలని, అలాగే యాంత్రీకరణపై రైతులకు శిక్షణను ఇవ్వాలని సూచించారు. గుంటూరు ఆంగ్రు లాం డిడిఇ డాక్టర్ విశాలాక్షి మాట్లాడుతూ ఈ ఏడాది అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంగా గుర్తించామని అన్నారు. కనుక కొర్ర, రాగి, సజ్జలు,

మాట్లాడుతున్న జగన్నాథరావు

జొన్నలపై నూతన రకాల విస్తరణ, హరిత ఆధారిత ఉత్పత్తులపై సాంకేతిక విస్తరణ చేయాలని అన్నారు. నూతన విస్తరణ విధానాలను, సాంకేతిక బదిలీని విరివిగా వాడాలని సూచించారు. అటారి ప్రధాన శాస్త్రవేత్త ఎ.ఆర్.రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విస్తరణ రైతుల్లో ప్రభావంపై అధ్యయనం చేయాలని సూచించారు. ఎడిఎ బి.రజిని మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం సందర్భంగా శ్రీకాకుళం వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన 200 సమూహాల్లో రాగి విత్తనాలను సరఫరా చేస్తామన్నారు. ఇందులో భాగంగా రుణ ధాన్యాల సాగుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. భాగ్యలక్ష్మి, ఇతర శాస్త్రవేత్తలు 2022-23లో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. 2023-24లో చేపట్టాల్సిన కార్యక్రమాల ప్రణాళికను శాస్త్రీయ సలహా మండలి సమావేశంలో వివరించారు. అనంతరం వరి సమగ్ర సస్యరక్షణలో సౌర శక్తితో నడిచే దీపపు ఎరప్రాముఖ్యత, చేప ఉత్పత్తులు తాజాగా ఉంచేందుకు మార్కెట్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల ప్రచురణలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ భగవాన్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ జగన్నాథం, డాక్టర్ శ్రీలత, ఎన్‌జిఒస్ నూక సన్యాసిరావు, పడాల భూదేవి,సంజీవరావు, రిలయన్స్ ఫౌండేషన్ తిరుమల రావు, ఉద్యాన వన, శిశు సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

పలువురి పరామర్శ

పలాస : గరుడఖండి గ్రామానికి చెందిన సామంతు అప్పారావు, రెంటికొట గ్రామానికి చెందిన టిడిపి ముఖ్య కార్యకర్త గుమ్మడి దాలయ్య, మందస మండలం బాహడాపల్లి గ్రామానికి చెందిన యాదవయ్య, పిడి మందసకు చెందిన అన్నపూర్ణ, సింగుపురం గ్రామానికి చెందిన నిమ్మన కుర ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శ్యాం సుందర శివాజీ మృతుల కుటుంబాలను సోమవారం పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు బి.కృష్ణంరాజు, బావన దుర్యోధన, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, తమిరి భాస్కరరావు, నవీన్ కుమార్, మంగళ పాత్రో, రాజశేఖర్, తలగాన, దుప్పల జగన్నాథం, సవర జగన్, ఢిల్లీరావు, తులసిరావు పాల్గొన్నారు.

ఎంపిపి ప్రతినిధి...

మండలంలోని గురుదాసుపురం గ్రామానికి చెందిన వైసిపి సీనియరు నాయకులు సొర్ర కామేశ్వరరావు తండ్రి చినబాబు మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ మాధవరావు, సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి, జి.షణ్ముఖరావు, బొత్స షణ్ముఖరావు, మామిడిమెట్టు సర్పంచ్ ప్రతినిధి సూర్య, నాయకులు వాసుదేవ్, పాలిన కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

జెడ్‌పిటిసి...

నౌపడ: సంతబొమ్మాళి మండలం గోవిందపురం పంచాయతీ ఎరకన్నపేటలో ఉప సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి తల్లి మృతి చెందారు. కుటుంబ సభ్యులను జెడ్‌పిటిసి పాల వసంత్‌రెడ్డి పరామర్శించారు. కోటబొమ్మాళి మండలం కమలనాథపురం పంచాయతీలో హేమ సుందర్‌రాజును పరామర్శించారు. వైస్ ఎంపిపి నక్క భీమారావు, రాజారెడ్డి, కూరాకుల అప్పారావు, మాధవ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : చీరలు పంపిణీ చేస్తున్న రవికుమార్, లక్ష్మీదేవి

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో ఈ మూడున్నరేళ్లలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి బయటపడాలంటే వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని, అన్ని వర్గాల ప్రజల భవిష్యత్‌కు నారా లోకేష్ భరోసా ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ పేర్కొన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవితో కలిసి కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు లోకేష్ మార్గనిర్దేకునిగా నిలుస్తారన్నారు. ఆయన చేపడుతున్న యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు ఎన్ని కుట్రలు చేస్తున్నా ప్రజలు అండగా నిలిచి ముందుకు నడిపించాలన్నారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు.

కంపోస్టు కాలనీలో వైద్య శిబిరం

నగరంలోని కంపోస్టు కాలనీలో కోల శ్రీనివాసదేవ్, పల్లపు కృపాసాగర్‌ల నేతృత్వాన లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పేదలకు వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందజేశారు. కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, సురకాశి వెంకటరావు, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, కవ్వాడి సుశీల, సీపాన రమ పాల్గొన్నారు.

గొండు శంకర్ ఆధ్వర్యాన...

నగరంలోని విశాఖ ఎ కాలనీలో ఉన్న జిల్లా పంచాయతీ సర్పంచ్‌ల సంఘం కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు గొండు శంకర్ ఆధ్వర్యాన నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేసి టిడిపి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు పళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.వి.రమణ, పాండ్రంకి శంకర్, అంబటి లక్ష్మీరాజ్యం, కంచు దశరథ, అంపోలు మూర్తి, బడగల వెంకటప్పారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

పాతపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా టిడిపి నాయకులు, సామాజికవేత్త మామిడి గోవిందరావు అభిమానుల మధ్యన కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ముందుగా ఈ నెల 27న యువగళం పాదయాత్రకు సంఘీభావంగా ఆర్‌టిసి నుంచి నీలమణి దుర్గమ్మ ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్ఎన్‌పేట మండల అధ్యక్షులు వెలమల గోవిందరావు, ఎఎంసి మాజీ చైర్మన్ కాగాన మన్మథరావు, పట్టుపురం ఎంపిటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, కోవిలాపు కృష్ణమాచార్య పాల్గొన్నారు.

నరసన్నపేట: టిడిపి కార్యాలయంలో బగ్గు రమణమూర్తి ఆధ్వర్యాన నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానుల మధ్య కేకు కట్ చేశారు. యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పలాస: టిడిపి కార్యాలయంలో సోమవారం టిడిపి ఆధ్వర్యాన లోకేష్ జన్మదిన వేడుకల కేక్ కోసి, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వజ్జ బాబురావు, గాలి కృష్ణారావు, జి.సూర్యనారాయణ, టి.రవిశంకర్‌గుప్త, బి.నాగరాజు, నవీన్, సురేష్,

పాతపట్నం : కేకును కట్ చేస్తున్న గోవిందరావు

నరసన్నపేట : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమణమూర్తి

డి.శంకర్, ఆత్మారావు, కమల్, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రొట్టెలు, పళ్లు పంపిణీ

కోటబొమ్మాళి: నారా లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా తెలుగు యువత అర్గనైజేషన్ సెక్రటరీ దాసరి కృష్ణవర్ధన్, కింజరాపు యువసేన కొత్తపేట ఆధ్వర్యంలో కొత్తపేట, కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డుపై ఉన్న వృద్ధులు, యాచకులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం లోకేష్ పేరుపై కొత్తమ్మతల్లి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: మండలంలోని పట్టుపురంలో ఎంపిపి ప్రతినిధి నంబాల వెంకటరావు ఆధ్వర్యాన నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంజిఆర్ కుటుంబసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

యువగళం ఆపడం ఎవరి తరం కాదు

ప్రజాశక్తి- పలాస

[illegible]

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సమావేశాలు విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

[illegible]

అవగాహన కల్పిస్తున్న సిఐ శ్రీనివాసరావు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి- పొందూరు

[illegible]

ఘనంగా చంద్రబోస్ జయంతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

స్వాతంత్ర్య పోరాటంలో అసమానమైన తెగువ ప్రదర్శించి దేశానికి స్వేచ్ఛా వాయువులు వచ్చేందుకు కీలకంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ పనిచేశారని హౌసింగ్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నక్క గణపతిరావు పేర్కొన్నారు. నగరంలోని గాంధీస్మారక నిధిలో వీర్రాజు నెలకొల్పిన గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 144వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. విగ్రహ దాత నక్క శంకరరావుతో పాటు డిసి, గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం గణపతిని కమిటీ సభ్యులు దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, గాంధీ మందిర నిర్వాహకులు సురంగి మోహనరావు, జామి లక్ష్మణరావు, నటుకుల మోహన్, వంకిరి అప్పారావు, పాటిలపల్లి జగన్నాథంనాయుడు, మెట్ట అనంతం భట్లు, పొన్నాడ రవికుమార్, గుత్తు చిన్నారావు పాల్గొన్నారు.

లావేరు : లావేరు శాఖాగ్రంథాలయంలో భారతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి గ్రంథాలయాధికారి ముదపాక శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే మురపాక శాఖాగ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు, సహాయకులు జి.సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జి.సిగడాం : మండలంలోని ఆనందపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వేషధారణ వేసి అందరిని అలరించారు. ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతమ్మ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల రూరల్: జెసిఎస్ ప్రెసిడెంట్ ఎస్.మోహనరావు అధ్యక్షతన ఫరిదంగి సచివాలయంలో నేతాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సీతాపురం సర్పంచ్ ప్రతినిధి బి.జగ్గారావు, సర్పంచ్ [illegible], ఎంపిటిసి బి.దేవమణి, [illegible], బి.విశ్వనాథం, జీవన్, ధనుంజయ్ పాల్గొన్నారు.

కుంభారవీధిలోని గ్రంథాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని గ్రంథాలయ అధికారి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. బోసు చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో [illegible] పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: జనసేన పార్టీ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి [illegible] పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు [illegible], మెట్ట సతీష్, గణేష్, [illegible], వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ [illegible] సింహాచలం, [illegible] పాఠశాల్లో ప్రెసిడెంట్ [illegible] శ్రీనివాసరావు అధ్యక్షంలో నేతాజీ జయంతి నిర్వహించారు.

కవిటి: [illegible] ప్రాథమిక పాఠశాల ఆవరణలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. [illegible] పాఠశాలలో నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, విద్యార్థులకు నేతాజీ ఆశయాలు వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం [illegible], ప్రిన్సిపాల్ [illegible], గ్రామస్తులు [illegible] పాల్గొన్నారు.

పలాస : [illegible] పాఠశాలలో నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం [illegible], ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: [illegible] ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం [illegible] రామారావు బోసు చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు [illegible] తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: [illegible] శాఖా గ్రంథాలయంలో [illegible] అధ్యక్షతన సుభాష్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు [illegible], విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న గణపతిరావు

మెళియాపుట్టి: మండలంలో [illegible] ప్రభుత్వ పాఠశాలలో చంద్రబోస్ జయంతి నిర్వహించారు. [illegible] అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: [illegible] విద్యా సంస్థలో [illegible] అధ్యక్షతన సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. [illegible] విద్యా సంస్థల్లో [illegible] సుభాష్ చరిత్ర ప్రదర్శన నిర్వహించారు. [illegible] సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో [illegible] పాల్గొన్నారు. [illegible] నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు.

'మధ్యాహ్న భోజనం' పరిశీలన

ఆముదాలవలస : [illegible]

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న [illegible]

[illegible]

జాతర ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

[illegible]

రావివలసలో నేత్ర వైద్య శిబిరం

ఎచ్చెర్ల రూరల్: [illegible]

రేపట్నుంచి సాయిబాబా ఉత్సవాలు

జి.సిగడాం : [illegible]

కృష్ణను సన్మానిస్తున్న శిష్టకరణ సంఘం నాయకులు

శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

[illegible]

14 వాహనాల వేలం

పలాస: [illegible]

కషాయం తయారు చేస్తున్న రైతులు

కషాయాల తయారీ

ప్రజాశక్తి- ఆముదాలవలస

[illegible]

పరామర్శిస్తున్న రామ్మోహన్ నాయుడు

టిడిపి పూర్వ వైభవానికి కృషి

లావేరు : [illegible]

చట్టాలపై అవగాహన అవసరం

ఎచ్చెర్ల రూరల్: [illegible]

నిత్యాన్నదానానికి విరాళం

శ్రీకాకుళం అర్బన్ : [illegible]

విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ కానివ్వం

పలాస : [illegible]

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

[illegible]

సర్పంచ్‌లకు గౌరవ వేతనం పెంచాలి

వినతిపత్రం అందజేస్తున్న [illegible]

ఆముదాలవలస : [illegible]

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- ఎచ్చెర్ల రూరల్

ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాసరావు

[illegible]

సంక్షిప్త వార్తలు

బాడీబిల్డర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

శ్రీకాకుళం అర్బన్ : [illegible]

విద్యార్థుల ప్రతిభ

నందిగాం: [illegible]

మంచి ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్

పలాస: [illegible]

కొండ ప్రాంతం అభివృద్ధికి కృషి

నందిగాం : [illegible]